## క్లుప్తంగా

### ఓర్వలేకే భౌతిక దాడులు


కొవ్వూరి వేణుమాధవ రెడ్డి

పెనుగొండ: ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారని రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి అన్నారు. ఆదివారం తూర్పుపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలన్నారు. సీఎం జగన్ త్వరగా కోలుకుని ప్రజల మద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. విజయవాడ లో నాలుగున్నర గంటలపాటు జరిగిన రోడ్ షో కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని దీనిని చూసి ఓర్వలేక ఇటువంటి దాడులు చేస్తున్నారన్నారు.

### సీఎంపై దాడిని ముక్తకంఠంతో ఖండించాలి


బుడితి సుమన్

నరసాపురం: మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ప్రజాస్వామ్య వాదులు ముక్తకంఠంతో ఖండించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఐటీవింగ్ కన్వీనర్ బుడితి సుమన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ప్రజల నుంచి వస్తోన్న స్పందన చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేసిన కుట్ర ఇది అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజలగుండెల్లో ఉన్నారని పేర్కొన్నారు. కనీవినీ ఎరుగని మెజార్టీతో మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కాబోతున్నారని వివరించారు.

### కళ్లకు గంతలు కట్టుకుని నిరసన


మేడపాడు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద జరిగిన దాడిని ఖండిస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం మేడపాడు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు గుణ్ణం నాగబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో రోజురోజుకీ ఆదరణ పెరుగుతుండుటతో ఓర్వలేని వారే ఆయనపై దాడి చేశారన్నారు. పోలీసులు వేగంగా విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని నాగబాబు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, నాయకులు ఓదూరి భాస్కరరావు, బోనం బులి వెంకన్న, వల్లభసాయి వెంకట నరసింహారావు, గుబ్బల వేణు, చల్లా విశ్వేశ్వరరావు, ఉచ్చుల స్టాలిన్, వినుకొండ రవి, చివటపు నాగేశ్వరరావు, గాడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జిన్నూరులో 27 మంది వలంటీర్ల రాజీనామా

పోడూరు: జిన్నూరు గ్రామానికి చెందిన 27మంది గ్రామ వలంటీర్లు ఆదివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి వి.రాంబాబుకు అందజేశారు. సచివాలయం–1 పరిధిలో 19 మంది వలంటీర్లు ఉండగా 16 మంది తమ విధులకు రాజీనామా చేశారు. సచివాలయం –2 పరిధిలో 16 మంది వలంటీర్లు ఉండగా 11 మంది రాజీనామా చేశారు. గ్రామంలో మొత్తం 35 మంది వలంటీర్లు ఉన్నారు. మిగతా వలంటీర్లు కూడా త్వరలో రాజీనామా చేయనున్నట్లు రాజీనామా పత్రాలు అందజేసిన వలంటీర్లు తెలిపారు. వలంటీర్లపై ప్రతిపక్షాల కుట్రలతో పాటు గ్రామాల్లో టీడీపీ, జనసేన నాయకులు తమపై వ్యవహరిస్తున్న తీరుతో రాజీనామా చేశామని పేర్కొన్నారు.

### అంబేడ్కర్ ర్యాలీని విజయవంతం చేయాలి

పోడూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి మహోత్సవాల్లో భాగంగా సోమవారం పాలకొల్లులో నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని అంబేడ్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, ఉపాధ్యక్షుడు బళ్ల రాజశేఖర్‌లు పిలుపునిచ్చారు. అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం వేడంగి, వేడంగిపాలెం, జిన్నూరు, జిన్నూరుపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. యూత్ సభ్యులను కలిసి కరపత్రాలను అందజేశారు.

### చాంబర్ అధ్యక్షుడిగా కారుమూరి

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా కారుమూరి నరసింహారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. జనరల్ సెక్రటరీ కనుమూరి వెంకట సీతారామరాజు, ట్రెజరర్ మామిడి వెంకటేశ్వరరావులు ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షులు వేగేశ్న రంగరాజు, పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

# అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

**చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు**

నరసాపురం: అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన సమాజం భారతదేశంలో వర్ధిల్లాలని అంబేడ్కర్ మహాశయుడు కోరుకున్నారని, ఆయన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని నరసాపురం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముదునూరి టాక్సీ స్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకలో ముదునూరి పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. అభివృద్ధి చెందిన సమాజంలో కుల అసమానతలకు చోటు ఉండకూడదని అంబేడ్కర్ ఆశించారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, బర్రి శంకరం, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, షెడ్యూల్‌కులాల సంక్షేమసంఘం అధ్యక్షుడు తిర్రే బాబూరావు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు వైబీఎస్, కాకిలేటి ఆనంద్, సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి పాల్గొన్నారు.


నరసాపురం: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


పెనుమంట్ర: ఎస్.ఇల్లిందలపర్రులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

**అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యం**

పెనుమంట్ర: నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే స్ఫూర్తిగా సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని పెనుమంట్ర మండలం ఎస్ ఇల్లిందలపర్రు, మల్లిపూడి, మార్టేరు గ్రామాలలో జరిగిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విజయవాడలో కోట్లాది రూపాయలు వెచ్చించి అంబేడ్కర్ ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా విజ్ఞాన సముపార్జన కోసం అక్కడ గ్రంథాలయాన్నికూడా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, ఏఎంసీ చైర్ పర్సన్ వెలగల వెంకటరమణ పాల్గొన్నారు. అలాగే మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం ఇన్‌ఛార్జ్ ఏడీఆర్ డాక్టర్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

**పెనుగొండలో..**

పెనుగొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133 జయంతి సందర్భంగా ఆచంట మండలం ఆచంట, కొడమంచిలి, తూర్పుపాలెం, పెనుగొండ మండలం పెనుగొండల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. పెనుగొండలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, కార్పొరేషన్ డైరక్టర్లు పోతుమూడి రామచంద్రరావు, బొక్కా అరుణ,మామిడిశెట్టి కృష్ణవేణి పాల్గొన్నారు. సిద్ధాంతంలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133 వ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిద్ధాంతం పార్టీ అధ్యక్షుడు జుత్తుగ దామోదర్, పార్టీ నాయకులు కుడిపూడి రామకృష్ణ, వీరవల్లి సతీష్ పాల్గొన్నారు.


పెనుగొండ: తూర్పుపాలెంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

**ఆచంటలో..**

ఆచంట మండలంలో ఆదివారం పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్యమాజీ ఏఎంసీ చైర్మన్ సుంకర ఇందిర, మాజీ ఎంపీపీ మట్టా ఆనందకుమార్, కొడమంచిలిలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్ కోట సరోజని పాల్గొన్నారు. ఎ.వేమవరంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కంశెట్టి చంటి, ఉప సర్పంచ్ కొండేటి సురేష్ బాబు,మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు.


పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

**అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం**

పాలకొల్లు అర్బన్: సమసమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ 133 జయంతి సందర్భంగా ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే శంభునిపేట బుద్దా యువజన సంఘం, గాంధీబొమ్మల సెంటర్, టాటా ఏస్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్, ధాంపేట, సబ్బేవారిపేట తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గుడాల గోపి పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు,పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, మద్దా చంద్రకళ, ఖండవల్లి వాసు, కోట రత్నరాజు, పాలపర్తి కృపనాథ్, పసుపులేటి వీరాస్వామి పాల్గొన్నారు. పట్టణంలోని పెదపేటలో నీలి జెండాను వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకులు గుణ్ణం నాగబాబు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ముచ్చర్ల శ్రీరామ్ ఎగురవేశారు. పూలపల్లి బుద్ధ ఆది ఆంధ్ర యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాలకొల్లు మండలంలోని లంకలకోడేరు, శివదేవునిచిక్కాల, తిల్లపూడి, అరట్లకట్ట, ఆగర్రు, ఆగర్తిపాలెం తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

**పోడూరులో..**

పోడూరు: దళితులు, బడుగు, బలహీనవర్గాలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడం ద్వారానే డాక్టర్‌బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదకుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా గుమ్మలూరు శివారు రావిగొప్పులో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్, మాజీ సర్పంచ్ కుక్కల దుర్గారావు, గంగోలు శ్రీను, ఈతకోట భాస్కరరావు, అలాగే జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుల్లో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ గుడాల శిరీషచంటి, ఎంపీటీసీ దిద్దే అఖిల పాల్గొన్నారు. అప్పన్నచెరువు శివారు సబ్బేవారిపేట గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మొగల్తూరులో..**

మొగల్తూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్తపాలెంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, ముదునూరి శ్రీకృష్ణంరాజు, డాక్టర్ అనిర్వన్న,లోకం నాని, కొల్లాబత్తుల రవికుమార్, కోడెళ్ళి వెంకట్రావు, వేగి బాబి, మైలాబత్తుల రాంబాబులు పాల్గొన్నారు. మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పడవల మేరీ, ఉపసర్పంచ్ బోణం నర్సింహారావులు పూలమాల వేసి నివాళులర్పించారు.

**యలమంచిలిలో..**

యలమంచిలి: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పూర్తిగా నమ్మి, చెప్పిన సిద్ధాంతాలను అమలు చేయడమే మనం ఆయనకు నిజంగా సమర్పించే అసలైన నివాళని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు ఆధ్వర్యంలో ఆదివారం మేడపాడులో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.కార్యక్రమంలో గుబ్బల వేణు, ఉచ్చుల స్టాలిన్, బొంతు వెంకట కర్ణారెడ్డి, లంక చిరంజీవి, జవదాల సువర్ణరాజు, పోలుకొండ ఏలియా భక్తసింగ్, పోలుకొండ వెంకట్ పాల్గొన్నారు. కొంతేరు లేత మామిడితోటలో భీమవరం డివిజన్ జీఎస్‌టీ ఆఫీసర్ నేతల గంగాధరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బద్దా నందికేశవరావు, వర్ధనపు సూర్యనారాయణ, ఉన్నమట్ల లక్ష్మణరావు, ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్, నేతల సరోజిని పాల్గొన్నారు.


పోడూరు: గుమ్మలూరులో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్


యలమంచిలి: మేడపాడులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మొగల్తూరు: కొత్తపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

## మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి


మర్రితిప్ప గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆదివారం నరసాపురం మండలంలోని మర్రితిప్ప గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నామంటూ ప్రసాదరాజుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చిమ్మిలి నాగమల్లేశ్వరరావు, తిరుమాని రామకృష్ణంరాజు, దొంగ మురళీకృష్ణ, మైనం సత్యనారాయణ, మన్నె రమేష్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

మొగల్తూరు: గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు, అల్లుడు డాక్టర్ అనిర్వన్నలు ఓటర్లకు సూచించారు. ప్రజాశీర్వా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని కొత్తపాలెం గ్రామలో ప్రచారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలోని శివాలయంలోనూ, ఆంజనేయ స్వామి ఆలయంలోనూ, అమ్మవారి ఆలయంలోను పూజలు నిర్వహించి ఇంటింట ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి ఈ అయిదు సంవత్సరాలలో కొత్తపాలెం గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి ఏసుబాబు, లోకం నాని, నిప్పులేటి బోస్,లోకం రాంబాబు, మైలాబత్తుల జయబాబు, దొంగ శ్రీను పాల్గొన్నారు.


కొత్తపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు, అల్లుడు అనిర్వన్న

**నరసాపురంలో..**

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలకు సూచించారు. ఆదివారం ఆమె పట్టణంలోని 14వ వార్డులో భర్త ముదునూరి ప్రసాదరాజు విజయం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్ కేసరి గంగరాజు తదితరులు ఉన్నారు.

## జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు


పాలకొల్లు అర్బన్: 15వ వార్డులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి దంపతులు, మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకటసత్యనారాయణ

పాలకొల్లు అర్బన్: అగ్రవర్ణంలోని పేదలను సైతం ఆదుకోవాలనే లక్ష్యంతో ఈబీసీ నేస్తం అమలు చేసి ఆ కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎ స్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. పాలకొల్లు పట్టణంలోని 15వ వార్డులో ఆదివారం గుడాల గోపి – మంగతాయారు దంపతులు, అలాగే మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడాల గోపి విలేకరులతో మాట్లాడారు. ప్రతీ కుటుంబానికి సీఎం జగన్ సంక్షేమం అందించడంతో ఓటర్ల నుంచి స్పందన లభిస్తోందన్నారు. సీఎం జగన్ రుణం తీర్చుకుంటామని ఓటర్లు అభయమిస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం చూసి ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎమ్మెల్యే నిమ్మల నియోజకవర్గానికి శాశ్వతమైన అభివృద్ధి చేసింది ఏమీ లేకపోవడంతో ఆయన పట్ల ప్రజలు పూర్తిగా వ్యతిరేకతతో ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులనాయుడు, అడబాల వెంకట రమణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్ యడ్ల ధనకొండలరావు, వార్డు నాయకులు యడ్ల నాగేశ్వరరావు, అనిశెట్టి సుబ్బరాజు, త్సవటపల్లి కృష్ణమోహన్, మండెల ఫణి, నాగిరెడ్డి కుమార్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

పాలకొల్లు సెంట్రల్: అగ్నిప్రమాదాల వల్ల ఆస్తి నష్టంతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా జరుగుతుందని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వైవీ జానకిరామ్ అన్నా రు. ఆదివారం స్థానిక యడ్లబజారు సెంటర్‌లో అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణల్లో సమయస్ఫూర్తితో స్పందించడం వల్ల ఎన్నో ప్రమాదాలను అరికట్టగలుగుతున్నారని అన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలు కూడా అవగాహన కల్పించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే సమయంలో సమయస్ఫూర్తితో స్పందించవచ్చన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బంది గుర్తుగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకూ వారం రోజులు పాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ముందుగా మృతుల సంస్మరణార్థం పుష్ప గుచ్ఛాలను ఉంచి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై కరపత్రాలను అందజేశారు.

## దొడ్డిపట్లలో వేడుకగా తెప్పోత్సవం

యలమంచిలి: దొడ్డిపట్ల గ్రామ దేవతలు కనకదుర్గమ్మ, మాణిక్యాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు శనివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ముగిశాయి. ఆలయ అర్చకులు చేబ్రోలు సుబ్బరాయశర్మ, చేబ్రోలు మణికంఠశర్మ బ్రహ్మత్వంలో వారం రోజులపాటు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వశిష్ట గోదావరి నదిలో హంస వాహనంపై శాస్త్రోక్తంగా తెప్పోత్సవం నిర్వహించారు.